# మా వెర్రివెధవ!

● ముట్నూరు సంగమేశం ●

★

ఈమధ్య మావాడు చాలా పొగరుబోతుగా మారిపోయాడు. కారణమేమిటా అంటే, అదే వింత! చెప్పుకోదగ్గ కారణం ఏదీ లేకుండానే వీడిల్లా మారిపోయాడంటే మేమంతా అదో జబ్బేమో అని కూడా అనుమానించేం మొదట్లో.

ఇంతకీ వాడిప్పుడు మావూరిలో మొనగాళ్ళందరికీ మొనగాణ్ణి అనే భావనలో మునిగి తేలుతున్నాడు. ఆ మధ్య ఎలక్షన్ల అడావిడిలో, యిద్దరు ముగ్గురు పెద్దవాళ్లు వీణ్ణి వోటడిగేరు. అదే యీ తలతిరుగుడికీ యీ అహంభావానికీ కారణమేమో! చెప్పలేం! కాని, తరవాత తెలిసింది లెండి!

అసలుసంగతి ఏమిటంటే—వాడి స్నేహితుల్ని అడిగితే తెలిసింది సుమండీ—మా వాడి చేతికి ఓ రెండువందల రూపాయలిచ్చి ఓ పెద్దమనిషి ఓట్లు గడించేట్ట. అందులో నూరు నూట యాభై దాకా మావాడికే 'స్వాహా' అయిందట. ఆ బాపతేదో యిప్పటికీ జేబులో ఆడుతూ ఉండబట్టి మావాడిలా క్రిందూ మీదూ చూడకుండా చరిస్తున్నాడని ఓ ఊహా!!

మావాడే ఒట్టి వెర్రివెధవని మేం, అనుకుంటూఉంటే, వీడిచేతికి రెండొందలు ఓట్లకోసం యిచ్చిన పెద్దమనిషి ఎటువంటి వ్యక్తో అని యీ మధ్య మహా ఆలోచించాను. ఈ తెలివి తక్కువ పెద్దమ్మని నమ్మిన ఆ ఘరానావ్యక్తి ఎలక్షన్లలో గెలిచి, మెంబరై, చివరకి, మావాడి తెలివితేటలవల్లే ఛైర్మెన్‌గూడా అయి కూర్చున్నాడంటే. నిజంగా, అటువంటి వ్యక్తి మావాడని, ఆ నరంపట్టు, నాడికొట్టు, పోల్చుకొన్నందుకు ఆ మహానుభావుణ్ణి ఎంతైనా మెచ్చుకోవాల్సింది! అటువంటి తెలివైనవాడు మా వూరికి ఛైర్మెన్ అయినప్పుడు మా అదృష్టం పండిందనాలా? వద్దా? ఇదంతా తన చాకచక్యమేనని మావాడు బోర విరుచుకో తిరిగేదంటే. మరి, అదీ ఒప్పుకోతీరవలసిందే! ఇంతకీ స్వతంత్ర భారతంలో ఎవడికి నచ్చినట్టు వాడు చరిస్తాడు! అడ్డేమిటి! అపేమిటి!!

ఇంతకీ యిప్పుడు చెప్పొచ్చేదేమిటంటే, ఊరికి ప్రముఖుడైన ఛైర్మన్ అంతవాడు, తన చాకచక్యం మీద ఆ కుర్చీలో నిలవగలిగినప్పుడు ఊరందర్నీ, తన చూపుడువ్రేలుమీదో, అధమం, చిటికినవ్రేలుమీదనో ఆడించితీరగలననే ధీమా, ఆడిద్దామనే ఆశ, అడకపోవడమా అనే అహంభావం, అన్నీ ఆవరించి మావాణ్ణి శివమెత్తించేయి.

ఇప్పుడు మావాడి ధోరణి విన్నారా! "ఇదుగో! నెల్లాళ్లలో చూడు నా ప్రతాపం! ఈ వూళ్లో నాకు అరువివ్వని కాఫీహోటేలంటూ ఉంటే చెవి గోయించుకోపోతాను, మళ్లా ఎలక్షన్లలో నా కేండేట్‌ని ప్రధానమంత్రిని చెయ్యకపోతే యిది మీసంకాదు. నమ్ము. వెధవ! వెంగళ్రావు కంత పొగరేం! చూడు నా తడాఖా! నా కేండిడేట్ చేత 'ఇంటిశాసనం' చేయించి, వీడి మేడ నేలమట్టం చెయ్యకపోతే, యీ పేరెట్టి పిలవొద్దు" ఇదీ పేలాపన, ఎంత చపకయిపోయిందో ప్రభుత్వం మా వాడికి!

'ఇంటిశాసనం' ఏమిట్రా వెధవా! అంటే వాడంటాడుగదా — "ఈనాంబిల్లు ఎల్లాంటిదో 'ఇంటిశాసనం' అలాంటిదే, ఇంట్లోకాపురంఉన్న




ఉచ్ఛ్వాసానికి ఊపిరితిత్తుల వ్యాధులకు పురోహిత్ వారి శ్వాసహారి వాడాలని వైద్యులు చెప్పుతారు. ఇతర మందులచే ఉబ్బస వ్యాధి త్వరగా కుదర్చవచ్చుననుట అబద్ధము. అవి వ్యాధిని నిర్మూలించక లక్షణాలను అణచిపెట్టి మరింత జాస్తిఅగునట్టు చేస్తాయి.

పురోహిత్ వారి శ్వాసహారి శాశ్వతంగా వ్యాధిని కుదుర్చును. మీరు సుఖంగా నిద్రపోతారు. సుఖంగా భోజనం చేస్తారు. బాగా అరిగించుకుంటారు. క్రమముగా ఆరోగ్యం బాగుపడుతుంది. మీ ఊపిరితిత్తులు బలపడును. ఉబ్బసం శాశ్వతంగా తగ్గిపోతుంది.

రు. 3-6-0, 5-12-0, 10-0-0 ల ధరలలో, 3, 6, 12 ఔన్సుల సీసాలు లభ్యమగును. కావలసినవారు

ఇంగ్లీషులో జాబులు వ్రాయాలి.

తయారుచేయువారు:

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్.

స్టాకిస్టు: మెసర్స్ అప్పా & కో.,

కెమిస్ట్సు, చైనాబజార్, మద్రాసు.

ఉబ్బసాన్ని పోగొట్టేందుకు
డాక్టర్ల మంచి మందు
శ్వాసహారి



పురోహిత్ శ్వాసహారి

DR. PUROHIT PHARMACY, KOLHAPUR.


వాడిదే యిల్లు. అదైనా రెండుగదులకంటె మించి ఉండకూడదు. అదీ దాని తాత్పర్యం, తెలిసిందా."

బాగుందికదూ! అయితే మావెర్రివెధవ ఏదో అవ్వాకులు చెవ్వాకులు కూస్తున్నాడని, పరస్పరంగా, మన్నికాదని ఊరుకుందామంటే, అదీ చికాకుగానే ఉంది. మునపటికిమల్లే వీణ్ణి వెర్రివెధవక్రింద కట్టేస్తే, వీణ్ణి ఆశ్రయించి పైకెగబాకుతూ ప్రభుత్వంకూడా చెలాయిస్తామంటూన్న వ్యక్తులంతా వెర్రివాళ్లేనా? అలాఅంటే, వీడేమంటే అదే, వాళ్లు వినేసి, వీరావేశంతో చరిస్తారా? అంటే, అదీ అనుమానంగానేఉందాయె! అట్టే ఆలోచిస్తే యీ విషయం నాకే వెర్రెత్తించేలా కనిపిస్తూంది.

ఈ మధ్య ఎవడో, మావాడు వీధంట పోతూ ఉంటే, అదెవ్వళ్ళతో అదే సందర్భంలోనో "వెధవ మునిసిపాలిటీ పోనిద్దూ" అన్నాట్ట!మరేం! ఆ కాస్త మాట పదిలంగా చెవిలోవేసుకో, హృదయంలో భద్రపరచుకో, ఆ ఆసామీ రూపురేఖావిలాసాల్తోపాటు, అట్టుముట్టు ఆనవాళ్ళన్నీ గ్రహించి, అతగాడి మేనమామ బావమరిదికి సవితన్నదమ్ముడు, మ్యునిసిపల్ ఆఫీసు బేటామీనుగా వుంటే, ఛైర్మన్‌తో చెప్పి,అమాంతంగా అతగాడి ఉద్యోగానికి ఉద్వాసన చెప్పి, ఉక్రోషం చల్లార్చుకున్నాడు. చూశారా? యీ మధ్య వీడి వ్యవహారం ఎంత ముదిరిపోయిందో! ఆ భోగట్టా విన్నతరువాత, యీ వెధవతో యింట్లోగూడా ఏ విషయమేనా మాట్లాడ్డానికి దడ పుడుతూంది.

అయితే, అవసరం తీరేకగూడా ఛైర్మన్‌గారిలా వీడి పాటకి పక్కవాయిద్యం వాయిస్తున్నారేమా అంటే, మళ్లా ఎలక్షన్లలో మావాడి వల్ల ఆయనకి కావలసే ఉపకారం గంపెడుందిట! అప్పుడవబోయే మినిస్ట్రీకోసం, యిప్పట్నుంచీ యిలా ఓట్ల రిజిస్ట్రీను ప్రారంభించా రాయన, అని, ఆ నోటా ఆనోటా వినికిడి!

ఏతావతా చెప్పొచ్చే సంగతేమిటంటే: మునపట్లా మా వాణ్ణి వెర్రివెధవక్రింద జమకట్టి చరించారంటే, చాలాప్రమాదం సుమండీ, నాల్గుప్రక్కలా చూసి ఏ వెర్రివెధవా లేకుండాచూసి మరీ ఏదేనా మాటవిసరండి! ఇప్పుడిలాటివాళ్ళ హయాం లావుగా ఉంది! పైని మీ యిష్టం!